# మనసులో మాట

KANCHARLA | నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

మంగళవారం 26 మే 2026 | పేజీలు 16




# గ్రేహౌండ్స్ దళంతో రాష్ట్ర హోం మంత్రి అనిత భేటీ

- లెఫ్ట్ వింగ్ తీవ్రవాద వ్యతిరేక చర్యలు, శిక్షణా సదుపాయాలపై సమీక్ష

**విశాఖ సిటీ..మే25( మనసులో మాట)**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం గ్రేహౌండ్స్ దళాన్ని సందర్శించి, ఆ సంస్థ యొక్క కార్యాచరణ సంసిద్ధతను, కొనసాగుతున్న వామపక్ష తీవ్రవాద వ్యతిరేక ప్రయత్నాలను సమీక్షించారు. మావోయిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా జాతీయ వ్యూహం మరియు సమన్వయ ప్రయత్నాలను సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ష ఇటీవల వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలన్నింటితో సమావేశమైన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యత చేకూరింది.

**సమీక్షలో రాష్ట్ర హోం మంత్రి అనిత చేసిన ముఖ్య ప్రస్తావనలు**

ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు ఉన్నప్పటికీ, భద్రతా దళాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గరిష్ఠ కార్యాచరణ నిఘాను కొనసాగించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు గ్రూపులు ఆకస్మిక దాడులు చేయడంలో పేరుగాంచాయని పేర్కొంటూ, ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యానికి తావులేదని ఉద్ఘాటించారు. గ్రేహౌండ్స్ దళం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాల శిక్షణ, కార్యాచరణ సంసిద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాన్ని మంత్రి ప్రశంసించారు. కమాండోల కోసం ప్రపంచ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలను

..మిగతా 13లో



# ఇంటికో పారిశ్రామికవేత్త రావాలి : కలెక్టర్

**విజయనగరం, రాజాంలో ఎంఎస్ఎంఈ పార్కులు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు నాయుడు**

**విజయనగరం, మే 25 :**

ప్రతీ ఇంటినుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కృషి చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అన్నారు. విజయనగరం మండలం కొండకరకాం గ్రామంలో సుమారు 12 ఎకరాల్లో రూ.10.44 కోట్లతో, రాజాం మండలం గార చీపురుపల్లిలో సుమారు 31.68 ఎకరాల్లో రూ.14 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణానికి, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం విజయవాడ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. కొండకరకాం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొని, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సాహం అందిస్తోందని, ప్రతీ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులను ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జిల్లాలో బొబ్బిలి, గజపతినగరం, ఎస్.కోట,

..మిగతా 15లో



## చంపావతి నది నుంచి నీటి తరలింపు పనులను ఆపాలి

**కలెక్టర్ సేతు మాధవన్ కి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వినతి పత్రం**

2




## రెవెన్యూ సేవలు వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి**

2

# పరిశ్రమలతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం/ కోటబొమ్మాళి, మే 25 (మనసులో మాట):**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మలి మండలం చీపురులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 12 ఎకరాల విస్తీర్ణంలో అంచనా వ్యయం రూ.10.51కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ( ) పార్క్ (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో దశలవారీగా

..మిగతా 2లో

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఖర్మిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# పరిశ్రమలతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం/ కోటబొమ్మాళి, మే 25 (మనసులో మాట):**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మలి మండలం చీపురులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 12 ఎకరాల విస్తీర్ణంలో అంచనా వ్యయం రూ.10.51కోట్ల తో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ( ) పార్క్ (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో దశలవారీగా ఎం ఎస్ ఎం ఏ పార్కులు అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగా జిల్లాలోని టెక్కలి, ఆముదాలవలస, ఇచ్ఛాపురం, నరసన్నపేట నియోజవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కులను అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 12 ఎకరాల్లో భూమిని 74 ప్లాట్ గా చదును చేసి రహదారులు, విద్యుత్తు, తాగునీటి, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి జిల్లాలో ప్రధానమైన ఎంఎస్ఎం పార్కుగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎంఈ పార్క్ కు నలు దిక్కులా రహదారుల సౌకర్యం ఉన్నందున పారిశ్రామిక వాడగా రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గ్రామాల్లో మౌలిక వసతులకు అవకాశం లభించి రాష్ట్రాలు ప్రగతి పదంలో పయనిస్తాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం సహకారంతో 12వేల కోట్లు నిధులు కేటాయించి పరిశ్రమకు అవసరమైన విద్యుత్తు భారం మూడు వేల కోట్లు ప్రభుత్వం భరించి విశాఖ ఉక్కు పరిశ్రమను నిలబెట్టామన్నారు. అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్, మంత్రి పవన్ కళ్యాణ్ భావితరాల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలకు నమ్మకం కల్పించి గూగుల్ డేటా సెంటర్, స్టీల్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంలో అంబాసిడర్ గా నిలిచారన్నారు. ఇటీవల పాయకరావుపేటలో లక్షా 50 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని పరిశ్రమల కోసం రెండు మాసాల్లో ఐదువేల ఎకరాల భూమి ఇచ్చేందుకు ప్రజలు సహకరించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు అభివృద్ధి జరిగితే పరిశ్రమలన్నీ పట్టణాల వైపు ఆధారపడకుండా పారిశ్రామిక వికేంద్రీకరణకు దోహదపడుతుందని, దీనిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణ సౌకర్యాలు, ఆదాయ వనరులు, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం వీటిపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగుల కల్పన లక్ష్యం గా ప్రభుత్వం ప్రణాళికతో కృషి చేస్తుందన్నారు . యువతను, స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పార్కులను ఏర్పాటు చేస్తుందన్నారు. జిల్లాలో నేరెడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగాయని, ముఖ్యమంత్రి ప్రాధాన్యతనిచ్చి రానున్న ఏడాదిన్నర లోగా నేరెడి బ్యారేజ్ పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నారని వెల్లడించారు.

**పరిశ్రమల ఏర్పాటుకు ప్రజల సహకారం అవసరం**

జిల్లాలో వలసల నివారణకు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, సమగ్రాభివృద్ధికి పరిశ్రమల ఏర్పాటుకు ప్రజలు అవగాహనతో మెలిగి చైతన్యవంతులై ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. పరిశ్రమల కు భూములు ఇచ్చిన లబ్ధిదారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయోజనాలు కల్పిస్తుందని మంత్రి భరోసానిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశ్రమల కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజలు మద్దతునిస్తేనే పారిశ్రామిక వేత్తలు వస్తారని, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరి ప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి పీ ఏ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ వి. కృష్ణ ప్రసాద్, ఆర్డీవో ఎమ్.కృష్ణ మూర్తి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం. సుధాకర్, తహసీల్దార్ ప్రసాద్, ఎమ్ పీ డీ ఓ ఫణేంద్ర కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# చంపావతి నది నుంచి నీటి తరలింపు పనులను ఆపాలి



- కలెక్టర్ సేతు మాధవన్ కి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వినతి పత్రం

**నెల్లిమర్ల, మే 25, మనసులో మాట న్యూస్:**

నెల్లిమర్ల,జరజాపుపేట నగర పంచాయతీ ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించకుండా చంపావతి నది నుంచి ఇతర ప్రాంతాలకు తాగునీటిని తరలించేందుకు జరుగుతున్న పనులను తక్షణమే నిలుపుదల చేయాలని నెల్లిమర్ల, జరజాపు పేట గ్రామాలకు చెందిన పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్ ను కోరారు. ఈ మేరకు వారంతా సోమవారం విజయనగరం చేరుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తమ సమస్యను ఇన్చార్జి కలెక్టర్ సేతు మాధవన్ కు, డిఆర్ఓ కు వివరించారు. జరజాపు పేట గ్రామ ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించకుండా చంపావతి నదిలోని తాగునీటి వనరును ఇతర ప్రాంతాలకు తరలించడంపై తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని స్పష్టం చేశారు. జరజాపుపేట ప్రజల కోసం గతంలో మంజూరై ప్రస్తుతం నిలిచిపోయి ఉన్న మెగా రక్షిత నీటి పథకం పనులు తక్షణమే ప్రారంభించాలని అన్నారు. అలాగే చంపావతి నదిలో ఇన్ ఫిల్టర్ రేషన్ బావులను తవ్వి తాగునీటిని బయట ప్రాంతాలకు సరఫరా చేస్తే ఆ నదిపై ఆధారపడి ఉన్న తమ గ్రామ రక్షిత నీటి పథకాలు ఎండిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి నీటి సమస్యలు రాకుండా భూగర్భ జలం పెరిగే విధంగా మా తమ గ్రామ సమీపంలో చంపావతిలో చెక్ డ్యాము ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. తమ గ్రామ తాగునీటి సమస్యను పరిష్కరించకుండా అధికారులు ముందుకు వెళితే ఆందోళన బాట తప్పదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పక్షాల నాయకులు సముద్రపు రామారావు, అవనాపు సత్య నారాయణ, చిక్కాల సాంబశివరావు, లెంక అప్పలనాయుడు, ఎం ఎం నాయుడు, కాళ్ల సన్యాసిరావు,కాళ్ల రాజశేఖర్, నల్లి బంగారు చంద్రశేఖర్, మద్దిల వాసు, కిల్లంపల్లి రామారావు, డొంక కృష్ణ, సముద్రపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు వేగవంతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 25 :**




జిల్లాలో ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడంతో పాటు పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగంగా అందే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో మొదటగా రెవెన్యూ టీజీఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని, అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని అధికారులకు సూచించారు. మ్యుటేషన్ ప్రక్రియల పురోగతిపై సమీక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూమి రికార్డుల మార్పులు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. AP సేవా పోర్టల్ ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలాల దరఖాస్తులు, ఖాళీ స్థలాల గుర్తింపుపై చర్చిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కె వై సి పట్టాదారు పాస్ పుస్తకం ప్రక్రియలపై సమీక్ష నిర్వహించి, రైతులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ వన్ సేవల అమలుపై చర్చించి, ప్రజలకు సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుమోటో సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై సమీక్షిస్తూ అర్హులైన వారికి నిర్దిష్ట సమయంలో సర్టిఫికెట్లు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్





**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 25 :**

విజయనగరం కంటోన్మెంట్ పురపాలక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల పంపిణీ, భద్రతా ఏర్పాట్లు మరియు పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత అందరి బాధ్యత

## అల్లూరి ఎస్పీ అమిత్ బర్దర్





**అరకులోయ, మే 25 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత మనం మన అందరి బాధ్యత అనే కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సోమవారం అరకులోయ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళలు మహిళ భద్రత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే మహిళలకు ఉన్న చట్టాలు ప్రతి మహిళ తెలుసుకొనే విధంగా అవగాహన కల్పిస్తూ మహిళలకు మహిళలంటే గౌరవం ప్రేమ అనురాగంతో మహిళలను గౌరవించేలా మహిళలకు ఉన్న చట్టాల గురించి ప్రతి మహిళలకు ఉన్న చట్టాల గురించి ప్రతి మహిళలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎస్పి ఆదేశించారు.అలాగే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలపై వ్యక్తిగతంగా ఉన్న కొన్ని అవరో ధాలపై స్వయంగా అధికారులకు చెప్పుకోవాలని ఎస్పీ తెలియజేశారు. మీ భద్రతే మా బాధ్యత మహిళ హింసకు వ్యతిరేకంగా పోరాడండని మహిళలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అరకు లోయ సీఐ, ఎస్సై ఎల్ హిమగిరి, మల్లేశ్వరరావు మరియు ఉమెన్ రైట్స్ నాయకులు కృష్ణకుమారి మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జూన్ 12, 13 తేదీలలో లూధియానా లో జరగబోయే ఫెడరేషన్ కప్ బాడీ బిల్డింగ్ పోటీలకు అనకాపల్లి నుంచి సంతోష్, ప్రసాద్ ఎంపిక

**అనకాపల్లి ప్రతినిధి, మే 25 (మనసు లో మాట ):**



పంజాబ్ రాష్ట్రం లూధియానా లో జూన్ 12,13 తేదీ లలో జరగబోయే ఫెడరేషన్ కప్ బాడీ బిల్డింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా కి చెందిన 60 కేజీ ల విభాగం లో పి.ప్రసాద్, 70 కేజీల విభాగం లో పి.సంతోష్ లు ఎంపికయ్యారు. ఈ మేరకు ఫెడరేషన్ కప్ పోటీలకు ప్రసాద్, సంతోష్ ఎంపిక అయినట్టు రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల నూజివీడు లో జరిగిన పోటీలలో ప్రసాద్, సంతోష్ మొదటి స్థానం పొందారని అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ కార్యదర్శి శిలపరశెట్టి బాబి తెలియజేశారు. కాగా ఆదివారం రాత్రి అనకాపల్లి లో జరిగిన జిల్లా అసోసియేషన్ సభ్యులు సమావేశంలో ప్రసాద్, సంతోష్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ అధ్యక్షులు అమరపల్లి కృష్ణాజి, యం.రామచంద్రరావు, మద్దాల రాకేష్, కరణం చినబాబు, జనపరెడ్డి శ్రీను, భాస్కర్, నరేంద్ర, ఆళ్ల ప్రసాద్, శివ సాయి, సిహెచ్ శ్రీనివాస్, జి. పృధ్వీ, పి. కుశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: కమిషనర్



**విజయనగరం టౌన్, మే 25 (మనసులో మాట) :**

నగరంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను నెల రోజుల్లో గా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు కమిషనర్ బాలస్వామి సూచించారు. ఆయా పనులు నిర్ణీత కాలంలో పూర్తి అయ్య విధంగా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన తన చాంబర్లో ఇంజనీరింగ్, అకౌంట్స్, కాంట్రాక్టర్లతో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 98 అభివృద్ధి పనులకు గాను 10 కోట్ల రూపాయల నిధులను వి.ఎం.ఆర్.డి.ఏ సంస్థ మంజూరు చేసిందన్నారు. ప్రతిపాదిత పనులను 30 రోజుల్లోగా పూర్తి చేసేందుకు నిర్దేశించామన్నారు. ఈనెల 28వ తేదీన టెండర్లు తెరుస్తామని, 29వ తేదీన వర్క్ ఆర్డర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసినట్లయితే మరో 5 కోట్ల రూపాయలను విడుదల చేసేందుకు వి.ఎం.ఆర్.డి ఏ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఈఈ ప్రసాదు, డీఈలు శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, గణాంక అధికారి రోజా రాణి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## "పొదుపు జాగ్రత్తలు – బాధ్యతాయుత జీవనం"



**టెక్కలి , మే 25 (మనసులో మాట)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా టెక్కలి ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. దేశంలో మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులు, యుద్ధ ప్రభావాలు, ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న ఇంధన ధరలు, నీరు-విద్యుత్ వనరులపై అధిక ఒత్తిడి నేపథ్యంలో ప్రజలు బాధ్యతాయుత జీవన విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన "పొదుపు జాగ్రత్తలు - బాధ్యతాయుత జీవనం" పిలుపును ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పేందుకు జిల్లావ్యాప్తంగా సమగ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వినతిపత్రంలో కోరారు.

అదేవిధంగా ప్రతి గ్రామంలో గ్రామసభల ద్వారా "పొదుపు - భవిష్యత్ భద్రత" అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గృహ విద్యుత్ పొదుపు, నీటి సంరక్షణ, కుటుంబ ఆర్థిక నిర్వహణపై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టెక్కలి మండలం అధ్యక్షులు జర్జాన రాంజీ, ఉపాధ్యక్షులు వడిసి బాబురావు, లావణ్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

# పిజిఆర్ఎస్ కు వినతుల వెల్లువ



**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్ర-తినిధి, మే 25 :**
స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక', 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులను అధికారులకు అందజేసారు. పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్కు అందిన మొత్తం 191 వినతులు నమోదుకాగా అందులో అత్యధికంగా 87 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, భూ, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింటు కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను ఆన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**శాఖల వారీగా వచ్చిన వినతులు**

రెవెన్యూ: 87, డిఆర్డిఎ25, పంచాయతీ రాజ్: 17, విద్యుత్6, గృహ నిర్మాణ శాఖ1, మున్సిపల్18, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ2, గ్రామ సచివాలయ శాఖ4, విద్య శాఖ6, ఇతర శాఖలు25 వినతులు వచ్చాయి. 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, పి.జి.ఆర్.ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.మురళీ, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కళావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలి :సిఐటియు



**విజయనగరం టౌన్, మే 25 (మనసులో మాట) :**
మున్సిపల్ పారిశుద్ధ్య, వాటర్ సరఫరా విభాగంలో ఆప్కాస్ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుల బిడ్డలకు మానవతా దృక్పథంతో ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జగన్మోహన్రావు, అధ్యక్షులు బి .భాస్కరరావు, కోశాధికారి బి .హరిబాబు నేతృత్వంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి, ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న మున్సిపల్ కార్మికుల కారుణ్య నియమకాల చేపట్టడంలో కాలయాపన తగదన్నారు. విజయనగరం, నెల్లిమర్ల, బొబ్బిలి, రాజాం మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య మరియు వాటర్ సరఫరా విభాగంలో పనిచేస్తూ సర్వీస్ లో ఉండగా మరణించిన కార్మికుల వివరాలను సేకరించి, వారి బిడ్డలకు ఉపాధి కల్పించడం ద్వారా ఖాళీలు భర్తీ కి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రత రీత్యా మున్సిపల్ కార్మికులు వడదెబ్బ గురి కాకుండా ఉదయం 9 గంటల లోపే పనులు ముగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసామన్నారు.

## ముస్లిం, క్రిస్టియన్స్ మత పెద్దలతో శాంతి భద్రత పై చర్చ అరకులోయ సీఐ ఎల్ హిమగిరి



**అరకులోయ, మే 25 (మనసులో మాట):**
అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి మండలాల పరిధిలో స్థిరపడ్డ ముస్లిం మరియు క్రిస్టియన్ మత పెద్దలతో శాంతిభద్రతపై చర్చించినట్లు అరకులోయ సీఐ ఎల్ హిమగిరి తెలిపారు. సిఐ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మత విభేదాలు మత విధ్వంసం వంటి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మరియు శాంతి భద్రతకు ఎటువంటి విఘాతం కలిగించే విధంగా మరియు ప్రభుత్వం అనుమతి లేకుండా చట్టానికి వ్యతిరేక కార్యక్రమాలు లేకుండా ఉండాలని సిఐ సూచించారు. అంతేకాకుండా చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జరపకూడదని అందుకు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమానికి పాల్పడిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. అరకులోయ ఎస్సై టి మల్లేశ్వరరావు మరియు ముస్లిం, క్రిస్టియన్స్ మత పెద్దలు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేయండి టిడిపి మండల అధ్యక్షులు శతక బొంజు బాబు.



**హుకుంపేట మే 25 మనసులో మాట**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న "మహానాడు 2026" కార్యక్రమాన్ని అఖండ విజయవంతం చేయాలని టిడిపి హుకుంపేట మండల పార్టీ అధ్యక్షుడు శతక బొంజుబాబు పిలుపునిచ్చారు. హుకుంపేట మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని "మంగళగిరి కాన్సెప్ట్" వేదికగా రెండు రోజుల పాటు మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే లైవ్ టెలికాస్ట్ ద్వారా పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. హుకుంపేట మండల పరిధిలోని టిడిపి అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు..

## చలివేంద్రం ప్రారంభించిన జేసీ



**విజయనగరం టౌన్, మే 25 (మనసులో మాట) :**
వేసవి దాహార్తిని తీర్చేందుకు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో చల్లని మజ్జిగ, మంచినీరు ఉచితంగా అందజేసే చలివేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ సోమవారం ప్రారంభించారు. ఏంజెల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం ద్వారా గ్రీవెన్స్ కు వచ్చిన వారికి మజ్జిగ, మంచినీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## హ్యూమన్ రైట్స్ కమిషన్, ఆర్.టి.ఐ. ఏజెంటుల పేరుతో దోపిడీలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతిని-ధి, మే 25 :**

కొంతమంది వ్యక్తులు ఇటీవల హ్యూమన్ రైట్స్ కమిషన్, ఆర్.టి.ఐ. ఏజెంటుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ భూతగాదాలు, ఆస్తి తగాదాలలో దూరి వాటిని పరిష్కరిస్తామని చెప్పి ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వ్యక్తుల ఎవరైనా వస్తే వారిని నమ్మవద్దని, వెంటనే పోలీసు వారికి సమాచారం అందిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని, రౌడీ షీట్స్ తెరుస్తామని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు జాతీయ మానవ హక్కుల కమిషన్ తమని సభ్యులుగా నియమించిందని, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రజలను మభ్యపెట్టి, భూతగాదాలలో, ఆస్తి తగాదాలలో దూరి బలవంతంగా వారి నుండి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. మరికొంతమంది రైట్ టూ ఇన్ఫర్మేషన్ (ఆర్.టి.ఐ) ఏజెంటుల పేరుతో





గ్రామ స్థాయిలో వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం లేదా ఎన్.హెచ్.ఆర్.సి., ఎస్.హెచ్.ఆర్.సి., ఆర్.టి.ఐ. విభాగాలకు చెందిన అధికారులు ప్రైవేట్ వ్యక్తులను గ్రామ స్థాయిలో ఏజెంట్లుగా నియమించరని తెలిపారు. ఇవి పూర్తిగా చట్ట విరుద్ధమైన చర్యలని, ఎవరైనా వ్యక్తులు, సభ్యులు వీటి ఏజెంటులమని గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను భయానికి గురిచేసి, ప్రజల నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడితే డయల్ 100/112 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటువంటి వ్యక్తులపై స్థానిక పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు అందితే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిపై నిఘా పెట్టేందుకు రౌడీ షీట్స్ తెరవాలని అధికారులను ఆదేశించారు.

## రక్తధానం చేయండి ప్రాణ ధాతలు కండి - బాజపా

**గాజువాక (మనసులోమాట )మే 25**

బిజెపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం విశాఖపట్నం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్ గారి 41వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కాశీరాజు తదితరులు సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేసారు. కార్యక్రమంలో నాయకులు దాడి




రమేష్ ,సోంబాబు,గూటూరు శంకరరావు , నాగేశ్వరరావు, కిలాని ముసలయ్య,గ్రంధాలయ చైర్మన్ సతీష్,బొత్స,జగదీష్, కొల్లి మనోహర్, మద్ది కృష్ణారెడ్డి,ఈగలపాటి యువశ్రీ,వర్రి లలిత,యంమ్ ఆర్పియస్ జిల్లా అధ్యక్షులు దీపక్,పొలిమేర శ్రీనివాసరావు,విజయబాబు,వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వినోద్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల అవినీతిపై ప్రభుత్వం దృష్టి సారించాలి..

- **కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు వికాస్ పాండే**

**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ప్రైవేట్ ప్రైవేట్ విద్యా సంస్థల్లో అవినీతి ఎక్కువగా జరుగుతుందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు వికాస్ పాండే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్కూల్లో కళాశాలలో ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ కోచింగ్ అని చెప్పి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా తల్లిదండ్రులు, విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఐఐటీ, మెడికల్ శిక్షణ పేరుతో ప్రజలను మోసం చేస్తు




న్నారన్నారు. ఆరో తరగతి నుండి ఐఐటీ మెడికల్ తర్ఫీదని చెప్పి ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఐఐటి మెడికల్ వంటివి ఇంటర్, 12 తర్వాతే ఆయా పరీక్షలకు రాయవలసి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి ఆయా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో పరిమితికి మించి గంటల తరబడి తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. విద్యాసంస్థల టైమింగ్ కేంద్రం విధించిన నిబంధనల మేరకు అమలు చేయాలని కోరారు. కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ స్పోక్ పర్సన్ కే అవినాష్, జిల్లా అధ్యక్షులు శరత్ చంద్ర, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పివిజి విశ్వనాథ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీధర్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఆర్థికపరమైన భద్రత కల్పించిన కేంద్ర ప్రభుత్వం



**వి మాడుగుల మే 25 (మనసులో మాట)**

మాడుగుల మండలం ఎం కోటపాడు లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్ గార్ అండ్ అజావిక మిషన్గ్రామీణ గా మార్చింది.

మిషన్ లో భాగంగా సోమవారం అనకాపల్లి జిల్లా, విమాడుగుల మండలం,ఎం కోటపాడు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు తాటికొండ స్వామి, భారతీయ జనతా పార్టీ మండల సతీష్ మరియు భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కలిసి ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈరోజు చెరువు పనికి వచ్చిన కూలీలకు మిషన్ కోసం వివరించడం జరిగింది. గతంలో పని చేసిన పనికి సంబంధించిన డబ్బులు సక్రమంగా అందేవి కావు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ మిషన్ ద్వారా కూలీలకు నేరుగా ఆధార్ సీడింగ్ ఉన్న వారు బ్యాంక్ అకౌంట్ కి నేరుగా జమ అవుతున్నాయి అని మిషన్ యొక్క పూర్తి వివరాలు వివరించడం జరిగింది. కష్టపడే ప్రతి కూలీకి ఏ నష్టం జరగకుండా ఉండటమే ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని కూలీలకు అందరికీ తెలియజేసి ఎండలు ఎక్కువగా ఉండడం కారణంగా వచ్చిన ప్రతి కూలీలకి శీతల పానీయాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమం ముగిసాక కూలీలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక భద్రత వలన మేము ఎంతో ఆనందంగా ఉన్నామని కూలీలు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## విశాఖ దుర్గా వాహిని కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు



**వి మాడుగుల మే 25 (మనసులో మాట)**

విశాఖపట్నం లోజరుగుచున్న దుర్గావాహిణి వర్గ కార్యక్రమం కి సోమవారం మాడుగుల మండలం కేజే పురం గ్రామానికి చెందిన విద్యార్థులు, రాపేటి రామకొండా రావు మాస్టర్, ఉపాధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్, అనకాపల్లి జిల్లా పూర్తి కాల కార్యకర్తలు,ప్రాంత దుర్గావాహిణి, శోభారాణి తదితరులు హాజరయ్యారు.

## ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలి : ఎస్పీ



**విజయనగరం, మే 25 (మనసులో మాట) :**

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ''ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సోమవారం విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 26 ఫిర్యాదులను స్వీకరించారు. భూతగాదాలకు సంబంధించినవి 13, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, ఇతర అంశాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు ఉన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిసిఆర్బి సిఐ కే.కుమారస్వామి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎస్ఐ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్పీల బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలి..

### పి జి ఆర్ ఎస్ లో వినతి



**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ఆర్పీల బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని సోమవారం జీవీఎంసీలో జరిగిన పి జి ఆర్ ఎస్ లో కమిషనర్ కు ఆర్పీలు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్పి మెప్మా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వారంతా నిరసన చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆర్పి మెప్మా ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి మణి మాట్లాడుతూ ఆర్పీలపై అధిక పని ఒత్తిడి భారాన్ని తగ్గించాలన్నారు. అదే విధంగా పెండింగ్లో ఉన్న ఆర్పీల మూడు నెలల బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాగిన్స్ ఆగిపోయిన వాళ్లకి లాగిన్స్ ఇవ్వాలని కోరారు. ఎటువంటి కోతలు లేకుండా పూర్తి జీతం చెల్లించి, వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్పీలు పాల్గొన్నారు.

# ఏయూలోని బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలోని అవకతవకలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి..

## విదసం డిమాండ్





**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ఆంధ్రా యూనివర్సిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో అవకతవకలపై విచారణకు రిటైర్డు జడ్జి నియామకం సమ్మతం కాదని, సిట్టింగ్ న్యాయ మూర్తిచే విచారణ జరపాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. తర్వాత పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది నవంబరులో ఆంధ్రా యూనివర్సిటీలో 28 ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో అక్రమాలు, అవినీతి చోటుచేసుకుందని, దీనిపై సిటింగ్ న్యాయ మూర్తిచే విచారణ చేపట్టాలని నవంబర్ 17న విదసం కలెక్టరుకు పిర్యాదు చేసిందని గుర్తు చేశారు. ఆ పిర్యాదుపై 6 నెలల కాలయాపన అనంతరం రిటైర్డు న్యాయ మూర్తిచే జరిగే విచారణకు హాజరై సాక్షాలు చూపాలని విదసం కు నోటీసు ఇచ్చారన్నారు. యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలకు బాధ్యులుగా రిజస్ట్రార్, వీసీ లు అని పత్రికలు, ప్రసంగాలు ఘోషిస్తుంటే వారే సొంతంగా నచ్చిన వారిని ఏరికోరి ఓ విశ్రాంత న్యాయం మూర్తిని విచారణ కోసం నియమించుకోవడం విడ్డూరంగా ఉందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని ఆక్షేపించారు. ఏయూ ఉద్యోగ నియామకాల్లో నిజాలు నిగ్గు తేలాలంటే సిటింగ్ న్యాయ మూర్తిచే విచారణ చేపట్టాలని, బహిరంగ విచారణ ద్వారా బాదితులు కూడా పిర్యాదు చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోడదాసి సుధాకర్, జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, బూల భాస్కరరావు, గుడాల ఈశ్వరరావు, సబ్బవరపూ శ్రీనివాస్, గురు దేవి , నడుపూరు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూములు గిరిజనులకే ఇవ్వాలి






**టెక్కలి: మే 25 (మనసులో మాట).**

ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దేగ ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం టెక్కలి మండల కేంద్రంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎల్.యన్ పేట మండలానికి చెందిన బెన్నాడిగూడ, కొత్త గూడ, గోలుకొప్ప గ్రామాల గిరిజన రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఏవో రషీద్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గిరిజన రైతులు కొన్ని దశాబ్దాలు కాలంగా ఆ కొండలను, భూములను బాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం ఎకరానికి 99 పైసలకే ఇస్తుందని, దానికి ఏమో పారిశ్రామిక ప్రగతి కోసం ఇస్తున్నామని మాయ మాటలు చెబుతూ పేరు పెడుతుంది. కానీ తరతరాలుగా గిరిజనులు అడవులను సైతం బాగు చేసుకుంటూ సాగు చేసుకుంటున్నా భూములు మాత్రం గిరిజనులు కానివారికి ఇవ్వటానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని వాపోయారు. ప్రైవేట్ దళారులకు అప్పజెప్పేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఇటీవల రెవెన్యూ అధికారులు సుమారు 15 మంది ఆ గిరిజన గ్రామాలలో సర్వే చేయడానికి వెళ్ళగా అక్కడ గిరిజనులు సర్వే చేయకుండా అడ్డుకున్నారన్నారు. ఇన్ని ఏళ్లగా సాగు చేసుకుంటున్న భూమి గిరిజన రైతులది కాదని, ఎవరో శ్రీకాకుళం లోని గిరిజనేత్ర రైతుదని చెప్పి ప్రభుత్వ అధికారులు గిరిజనులను బెదిరించడం ఎంత వరకు సమన్యాసమని ప్రశ్నించారు. గిరిజనలు రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, అందులో పిసా, వన్ ఆఫ్ సెవెంటీ ఇలా రకరకాలు చట్టాలు ఉన్నప్పటికీ సుమారు 100 ఏళ్ల నుండి ఆ భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడమే ప్రభుత్వాల యొక్క దౌర్భాగ్యం అన్నారు. గిరిజనులు అన్ని పన్నులు చెల్లిస్తున్న భూమికి ప్రభుత్వం ఇప్పటికే పట్టాలు మంజూరు చేయాలని, కానీ ఇంతవరకు పట్టాలు మంజూరు చేయకుండా ఈ భూమి ఎవరిదో అని చెప్పడం అంటే ఇది ప్రభుత్వ యంత్రాంగం గిరిజనేత్రాలు రైతులకు లొంగిపోయే చేస్తుందా... లేక గిరిజనులు దగ్గర నుండి డబ్బులకు ఆశించి గిరిజనులకు ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తుందా అని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నత అధికారులు ఈ సమస్యపై స్పందించి సమగ్రమైన విచారణ జరపాలని కమ్యూనిస్టు తరుపున డిమాండ్ చేశారు. 80 ఏళ్లగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు సర్వే జరిపి ఎవరు భూమి వారికి పట్టాలు ఇవ్వడానికి కావలసిన ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి పట్టాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో వారి పక్షాన కమ్యూనిస్టు పార్టీ సమస్య పరిష్కారం అయ్యేదాకా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజలందరి సంక్షేమం కోసం భారీగా పనిచేస్తున్నామంటున్న కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సొంత జిల్లాలో గిరిజనులు 80 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటివరకు ఎందుకు పట్టాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి జోక్యం చేసుకొని సాగులో ఉన్న గిరిజనులకు తక్షణం పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఉన్నత అధికారులను మరియు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, బొత్స సంతోష్, జిల్లా సమితి సభ్యులు సిహెచ్ రవి గిరిజనులు పాల్గొన్నారు.

## అర్హులైన మత్స్యకారులకు మత్స్యకార సేవలో నిధులు తక్షణమే విడుదల చేయాలి..

### ర్యాలీగా వెళ్లి పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతి







**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ప్రతి అర్హులైన మత్స్యకారులకు మత్స్యకార సేవలో నిధులు తక్షణమే విడుదల చేయాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విశాఖ ఫిషింగ్ హార్బర్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్, అధ్యక్షులు వంకా గురుమూర్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, మత్స్యకార నాయకులు వాసుపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో మత్స్యకారుల చేపల వేట విరామం సమయంలో మత్స్య కార్మికులకు ఇచ్చే మత్స్యకార సేవలో నిధులలో అవకతవకలను నిరసిస్తూ సోమవారం బీచ్ రోడ్ జాలరి పేట గాంధీ విగ్రహం సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం గేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలియ జేసి, తర్వాత జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 75శాతం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి, మత్స్యకార సేవలో పథకం నిధులు ఇంకా జమ కాలేదన్నారు. ప్రతి మత్స్యకారుడు అప్పుల్లో, ఆకలితో ఉన్నారని, ఇప్పటికే జెడి దృష్టికి సమస్య తీసుకువెళ్లడం జరిగిందని చెప్పారు. నాలుగు రోజుల్లో డబ్బులు జమ కానున్నాయని జెడీ చెప్పినప్పటికీ, ఇంత వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి మత్స్యకార సేవలో నిధులు జమచేయాలని కోరామని తెలిపారు. 2024 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం మత్స్యకార భరోసా పూర్తిగా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఒక వర్గానికి న్యాయం చేసి, మరో వర్గానికి అన్యాయం చేసేలా కూటమి ప్రభుత్వం నేడు ప్రవర్తిస్తుందని విమర్శించారు. మరో 24 గంటల్లో నిధులు విడుదల చేయని పక్షంలో సమస్యను రాష్ట్ర వ్యాప్త పోరాటంగా ముందుకు తీసుకువెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాంగణంలో వరుస దొంగతనాలు



**చీపురుపల్లి, మే 25:**

చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తరచూ జరుగుతున్న చిల్లర దొంగతనాలు అధికారులతో పాటు ప్రజల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి.

ప్రాంగణంలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, కార్ల నుంచి పెట్రోల్, డీజిల్‌తో పాటు వాహనాల చక్రాలను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఓ ద్విచక్ర వాహనానికి చెందిన ముందు చక్రాన్ని అగంతకులు అపహరించిన ఘటన వెలుగుచూసింది.

మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది కాకుండా ఇతరులు కూడా వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడం వల్ల భద్రత సమస్యలు పెరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. పార్కింగ్ చేసిన కార్లకు చెందిన టైర్లు, బ్యాటరీలు కూడా మాయమవుతున్నాయని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేయాలని పలువురు కోరుతున్నారు.

## రైల్వేలోని రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి...

### డిఆర్ఎం కార్యాలయం ఎదుట నిరసన




**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

రైల్వేలోని రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దొండపర్తి వద్ద గల డివిజనల్ రైల్వే మేనేజర్(డిఆర్ఎం)కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ధర్నాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్, వాల్టేర్ డివిజన్ కోఆర్డినేటర్ పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ రన్నింగ్ సిబ్బందికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఓవర్ టైమ్ అలవెన్స్, మైలేజ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఐపాస్ ద్వారా ఓవర్ టైమ్ అలవెన్స్ చెల్లించి,
ప్రమోషనల్ ప్యానెల్లను ఏర్పాటు చేయాలని కోరారు. సిబ్బంది టర్న్ రౌండ్‌ను 36 గంటలకు తగ్గించి, అవుట్ స్టేషన్‌లో రెండవ రన్నింగ్ రూమ్‌ను ఉపయోగించే సిబ్బందికి ఆర్‌హెచ్‌క్యూని అనుమతించాలన్నారు. ప్రతిపాదిత ఆర్‌జిడిఎ డివిజన్ నుండి ఇష్టపడే సిబ్బంది అందరినీ విఎస్‌కెపి డివిజన్‌కు తిరిగి తీసుకురావాలన్నారు. మెరుగైన భద్రత కోసం సిబ్బందికి అనుకూలమైన కోచింగ్ లింకులను అమలు చేయాలని కోరారు. రన్నింగ్ సిబ్బంది హెడ్ క్వార్టర్ బైపాస్ వర్కింగ్‌ను నిలిపి వేసి, రైల్వే బోర్డు మార్గదర్శకాల ప్రకారం రన్నింగ్ రూమ్ సౌకర్యాలను, 3స్టార్ ప్రమాణాలకు మెరుగుపరచాలన్నారు. ప్రతి టి.ఓ.కు కాల్ బుక్ అందించినప్పుడు భోజన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలు అధిక సంఖ్యలో రన్నింగ్ స్టాఫ్ కార్మికులు పాల్గొన్నారు.

## రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి..

### భారతీయ చైతన్య యువజన పార్టీ (బిసివై) డిమాండ్



**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని కఠినంగా అమలు చేయాలనివీటి రాష్ట్ర పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యులు నమ్మి అప్పలరాజు డిమాండ్ చేశారు.

భారతీయ చైతన్య యువజన పార్టీ (బిసివై) విజాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యులు నమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మీడియాతో మాట్లాడుతూ విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని కఠినంగా అమలు చేసి, ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల రిజర్వేషన్ బహిరంగ ప్రకటన చేయాలని కోరారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థల పూర్తి ఫీజు వివరాలను ప్రదర్శించాలన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అనధికార విద్యా సంస్థలపై చర్య తీసుకోవాలని కోరారు. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరైన జీతాలు, ఉద్యోగ భద్రత, ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎంపీడీవో కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం




**చీపురుపల్లి, మే 25,**

చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. డిడిఓ కే హేమసుందర్ సారథ్యంలో ఎంపీడీవో ఐ. సురేష్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మండల పరిషత్ కార్యాలయంతో పాటు ప్రాంగణంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డిడిఓ హేమసుందర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, టైపిస్ట్ సురేష్, పంచాయతీ ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాసిక రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీల కులుగా మళ్ళ సురేంద్ర నియామకం



**అనకాపల్లి ప్రతినిధి, మే 25 (మనసు లో మాట ):**

భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర నియమితులయ్యారు. సోమవారం విశాఖ లోని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు స్వగృహం లో మర్యాద పూర్వకంగా ఆయనను సురేంద్ర కలిసారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఘనం సత్కరించారు.

తదనంతరం మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ పరిస్థితుల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. కాగా ఈనెల 27,28 న జరగబోతున్న మహానాడు ను విజయవంతం చేయలన్నారు. అంతకుముందు మళ్ళ సురేంద్ర ను అభినందించి మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ చెందిన భక్తుడు అమ్మవారి గర్భగుడిలో ఏసీ కి 45 వేలు విరాళం



**వి మాడుగుల మే 5 ( మనసులో మాట)**

అనకాపల్లి జిల్లా ఈ మాడుగుల మండలం ఎమ్మకోడూరు గ్రామదేవత మోదకొండమ్మ తల్లి ఆరాధ్య దైవం కోర్కెలు తీర్చే కలప వల్ల అయిన టువంటి అమ్మవారి గర్భగుడిలో  ఏసీ నిమిత్తం 45 వేల రూపాయలు సోమవారం హైదరాబాద్ చెందినటువంటి  దొడ్డి గణేష్ భార్య శ్రీమతి దొడ్డి రాధ లు విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరావుకి ఇవ్వడం జరిగింది , వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యం కలగాలని కోరుచున్నాముఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ శర్మ , అప్పాన నాయుడు, సేన పతి గణేష్, పడాల లక్ష్మణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి, దగ్గువానిపాలెం, రాడివారి కళ్ళల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న గండి బాబ్జీని అడ్డుకోండి..





- **జిల్లా కలెక్టర్ కు పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం**

**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

పెందుర్తి మండలం, దగ్గువానిపాలెం, రాడివారి కల్లాలు సర్వే నంబర్ 107/11లో గల 8.08 ఎకరాల ప్రభుత్వ భూముల దురాక్రమణను సాగిస్తున్న గండి బాబ్జి చట్ట విరుద్ధ చర్యలను అడ్డుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మి విజ్ఞప్తి చేశారు. అదే భూమిపై ఇళ్ళు కట్టుకొని నివసిస్తున్న అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని కోరుతూ బాధితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. అనంతరం ఆమె బాధితులతో కలిసి పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని రాడివారి కల్లాలకు చెందిన 107/11 సర్వే నెంబర్ లోని భూమి ప్రభుత్వ భూమిగా ప్రభుత్వ విచారణ ద్వారా గుర్తించారని తెలిపారు. సదరు భూమిపై తమకు హక్కులు ఉన్నట్లుగా గండి బాబ్జి, ఎంవివి బిల్డర్స్, అప్పలనాయుడు తదితరులు గత కొన్ని ఏళ్లుగా వ్యాజ్యాలు నడిపిన, వారికి అనుకూలంగా రిపోర్టు రాలేదన్నారు. అదే సందర్భంలో అనేక దఫాలుగా దురాక్రమించడానికి వారంతా ప్రయత్నించారని ఆమె ఆరోపించారు. ఇవన్నీ మీడియా ద్వారా బహిర్గతం అయ్యాయని గుర్తు చేశారు. అయితే చాలా కాలంగా అక్కడ నివసిస్తున్నట్లు విచారణ ద్వారా ప్రభుత్వ విభాగాలు గుర్తించాయని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకొని ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ పథకంలో భాగంగా 30032026న దరఖాస్తు చేసుకున్నారన్నారు. అయితే గండి బాబ్జి ఒత్తిడితో ఏ కారణం చెప్పకుండానే వాటిని అధికారులు రిజెక్ట్ చేశారని తెలిపారు. ఇప్పుడు గండి బాబ్జి తదితరులు, ఈనెల 19 నుండి సర్వే నంబర్ 107/11లో గల ప్రభుత్వ భూమిని దురాక్రమించడానికి ట్రాక్టర్లను, బుల్డోజర్లను ఉపయోగించి పెద్ద ఎత్తున ఆ భూమిని చదును చేసి రేకులతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న కాలనీ ప్రజలను మీ సంగతి కూడా చూస్తామనీ, మీ ఇల్లు ఎలా క్రమబద్ధీకరణ చేస్తారో మీకు ఎలా పట్టాలు వస్తాయో చూస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. పేదల ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించడానికి అది చెరువు భూమిగా నమోదయిందని అధికారులుగా చెబుతూ వస్తున్నారన్నారు. రాడివారి కల్లాల ప్రజలు 3003 2026న ఇచ్చిన ఫిర్యాదు కూడా పెండింగ్ లో ఉందని గుర్తు చేశారు. ఈ తరుణంలో భూ దురాక్రమణకు పాల్పడుతున్న వారిని నిరోధించి, ప్రభుత్వ భూమిగా బోర్డులు పెట్టి, నివాసితులకు క్రమబద్ధీకరణలో భాగంగా పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్లు కోరినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఎస్. వెంకటలక్ష్మి, నివాసితులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి..






**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, అవినీతి ఎన్ టి ఏ ను రద్దు చేయాలని, మెడికల్ కాలేజీలో అడ్మిషన్స్ కు రాష్ట్రాల స్థాయిలోనే ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని  ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ లో జాయింట్ కలెక్టర్ కి ఒక వినతిపత్రాన్ని అందజేసింది. అనంతరం ఈ సందర్భంగా ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి రాష్ట్ర సలహాదారులు డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో విద్య ఉమ్మడి జాబితాలోని మెడికల్ కాలేజీల నిర్వహణ రాష్ట ప్రభుత్వాల కింద ఉన్న అంశం అని తెలిపారు. కాబట్టి కేంద్ర స్థాయిలో ఒకే ఆల్ ఇండియా పరీక్ష అవసరం లేదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కోరుతూ వినతి పత్రంపై ప్రజల సంతకాలు సేకరించి, పి జి ఆర్ ఎస్ లో అందజేశామన్నారు.  నీట్ పేపర్ 2024లో లీకైందని, ప్రస్తుతం కూడా లీక్ కావడానికి కోచింగ్ మాఫియా హస్తం ఉందని చెప్పారు. విద్య అధికారాలను కేంద్రం చేతుల్లోకి తీసుకోవడాని దేశమంతటా ఒకే పరీక్ష పద్ధతిని తెచ్చి, అవినీతిని కేంద్రీకృతం చేశారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో పౌర చైతన్య వేదిక విశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కె. కోలవెన్ను చాంద్, ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. గోవింద రాజులు, రామప్రభు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం : కలెక్టర్





**జలుమూరు/ శ్రీకాకుళం, మే 25 (మనసులో మాట) :**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అన్నారు. జలుమూరు మండలం ఏనేటి కొత్తూరు గ్రామంలో రూ.9.27 కోట్ల అంచనా వ్యయంతో 8.95 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి భూమి పూజ చేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' సమ్మిట్‌లో భాగంగా జిల్లాలో ప్రతిపాదించిన 4 కొత్త పార్కులకు (టెక్కలి, ఆముదాలవలస, నరసన్నపేట, ఇచ్ఛాపురం) ఇక్కడి నుంచే వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాలేరని, నిరంతర కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఈ పార్కులు అద్భుత సోపానాలుగా నిలుస్తాయన్నారు. జిల్లాలో ఇప్పటికే ఎచ్చెర్లలో ఒక పార్కు అందుబాటులోకి రాగా.. పలాస, పాతపట్నం, శ్రీకాకుళం నియోజకవర్గాల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయని, 3వ విడత కింద నేడు మరో నాలుగు పార్కులకు శ్రీకారం చుట్టామని వివరించారు. ఏనేటి కొత్తూరు పార్కులో కొబ్బరి పీచు, ఆకులు, బొమ్మల తయారీతో పాటు ప్లాస్టిక్ రీసైక్లింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కార్గేటెడ్ బాక్సుల తయారీ వంటి పరిశ్రమలకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమని చెప్పారు. చిన్న పరిశ్రమలతో ప్రయాణం ప్రారంభించిన వారే భవిష్యత్తులో దిగ్గజ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏనేటి కొత్తూరు ఎంఎస్ఎంఈ పార్కులో 62 ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నామని, దీని ద్వారా సుమారు 370 మందికి ప్రత్యక్షంగా, 150 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పార్కు ద్వారా రూ.31 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడులతో 62 ఎంఎస్ఎంఈ యూనిట్లు స్థాపించే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో రూ.789 కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో, 16,311 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ఈ బృహత్తర ప్రణాళికను అమలు చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తె బగ్గు అర్చన, హార్టికల్చర్ అధికారి ప్రసాద్, ఏపీఐఐసీ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిలగాంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేసిన విప్ బెందాళం అశోక్

**కవిటి/శ్రీకాకుళం, మే 25 (మనసులో మాట):**



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్-2026లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన 38 ఎంఎస్ఎంఈ పార్కుల్లో కవిటి కూడా ఉంది. ఈ మేరకు సోమవారం కవిటి మండలం సిలగాం పంచాయతీ అల్లేరులో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కు శిలాఫలకాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి విప్ అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ.. ఒడిశా సరిహద్దుల్లో ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గం దశాబ్దాలుగా పెట్టుబడులు, పరిశ్రమలు లేక వలసల ప్రాంతంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చేందుకే కూటమి ప్రభుత్వం వికేంద్రీకృత పారిశ్రామికీకరణకు శ్రీకారం చుట్టిందని, స్థానిక ఉత్పత్తులను ఆధునీకరించి ఇక్కడి ప్రజలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పల్లెలను అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై త్వరలోనే ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతామని వెల్లడించారు. వ్యవసాయానికి దీటుగా గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, మూడో విడత కింద ప్రభుత్వం ఈ 'ప్లగ్ అండ్ ప్లే' పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఆర్డీవో రాచర్ల అప్పలరాజు వివరించారు. కాగా, విజయవాడలో జరిగిన ప్రధాన సమ్మిట్‌లో మెటా, అమెజాన్, జోహో వంటి అంతర్జాతీయ సంస్థలతో ప్రభుత్వం కీలక ఒప్పందాలు కుదుర్చుకోవడంతో పాటు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్లను సీఎం ప్రారంభించారు. కవిటిలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, కూటమి నాయకులు మణి చంద్ర ప్రకాష్, బాసుదేవ్ ప్రధాన్, రంగా రౌళో, భీమా రౌళో తదితరులు పాల్గొన్నారు.

## ఆడ దూడల పథకం పై విస్తృత ప్రచారం : పశుసంవర్ధక శాఖ డివిజనల్ డి. డి డాక్టర్ రెడ్డి కృష్ణ



**గంట్యాడ, మే 25 ( మనసులో మాట):**

ఆడ దూడల పథకంపై గ్రామాలలో విస్తృత ప్రచారం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సోమవారం గంట్యాడలో పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రెడ్డి కృష్ణ తెలిపారు. గంట్యాడ ప్రాంతీయ పశువైద్యశాల ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ, ఆడ దూడల పథకం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. డివిజన్ పరిధిలో పశుగ్రాసాలకు ఎలాంటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశుగ్రాస విత్తనాల ద్వారా, ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల చేత పశుగ్రాసాలు వేయించి పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రెడ్డి కృష్ణ తెలిపారు. ప్రస్తుత వేసవిలో పాడి రైతులకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. డివిజన్ పరిధిలోని పాడి రైతుల ముంగిటకే పశు వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించినట్లు పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిడి డాక్టర్ రెడ్డి కృష్ణ పేర్కొన్నారు.

## అర్హులైన గంగపుత్రులకు వేట నిషేధ భృతిని అందజేయాలి



**నక్కపల్లి, మే 25 (మనసులో మాట) :**

అర్హులైన మత్స్యకారులకు తక్షణమే వేట నిషేధ భృతిని అందజేయాలని రాజయ్యపేట గ్రామానికి చెందిన గంగపుత్రులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రం అనకాపల్లిలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో తమకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించాలని కోరుతూ మత్స్యకారులు జిల్లా కలెక్టర్ నకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకారులు మనుగడ సాగించేందుకు మత్స్యకార భరోసా కింద ఒక్కొక్క కుటుంబానికి 20వేల రూపాయలు వంతున ఆర్థిక సహాయం అందజేసింది. కానీ రాజయ్యపేట గ్రామానికి చెందిన అర్హులైన వందమంది మత్స్యకారులకు వేట నిషేధభృతి అంద లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. సముద్రంలో వేటాడితే గాని పూట గడవని గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసా పైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందక తమ పిల్లలతో పూట గడవక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విచారణ జరిపి అర్హులైన మత్స్యకారులు అందరికీ వేట నిషేధం ప్రతి అందజేయాలని మత్స్యకార నాయకులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామానికి చెందిన మైలపల్లి మహేష్ బాబు, గోసల సోమేశ్వరరావు, కాళ్ల దేవుడు, బొందలపు అప్పలరాజు తదితరులు ఉన్నారు.

మనసులో మాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# దేశ అభివృద్ధికి ప్రధానమంత్రి కృషి



**చీడికాడ, మే 25, (మనసులో మాట)**

దేశ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశేషంగా కృషి చేస్తున్నారని జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎర్రా వెంకటరావు అన్నారు ఆయన సోమవారం చీడికాడలో మాట్లాడుతూ దేశంలో మూడోసారి ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి అయిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు ఈరోజు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనత వల్ల ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మంచి పేరు ప్రక్యాతలు వస్తున్నాయన్నారు దేశంలో చాలా రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు జూలై 1 నుండి దేశంలో జిరాంజి ఉపాధి పనులు ప్రారంభమవుతాయి అన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గెజిటెడ్ విడుదల చేయడం జరిగిందన్నారు ఈ పథకానికి తాను జిల్లా కో కన్వీనర్ గా కేంద్ర ప్రభుత్వం నియమించిందని వెంకట్రావు తెలిపారు

## జనగణన సర్వేను సకాలంలో పూర్తి చేయాలి
## : జనగణన సూపర్వైజర్ శ్యాం కుమార్



**గంట్యాడ, మే 25 (మనసులో మాట):**

జనగణన 2027 ఇండ్ల జాబితా సర్వేను సకాలంలో పూర్తి చేయాలని, సోమవారం గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురం గ్రామంలో ఎన్యుమరేటర్లకు జనగణన సూపర్వైజర్ గంట్యాడ మండల వ్యవసాయ అధికారి బి శ్యాం కుమార్ సూచించారు. పెంట శ్రీరాంపురం గ్రామ సచివాలయంలో జనగణన ఎన్యుమరేటర్ ల తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జనగణన ఇండ్ల జాబితా సర్వే ప్రగతి పై సమీక్షించారు. గ్రామంలోని ప్రతి ఇల్లు జన గణన సర్వే జాబితాలోకి రావాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని జనగణన సూపర్వైజర్ శ్యాం కుమార్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు ఆయన పలు సూచనలు ఇచ్చారు.

# కృత్రిమ మేధస్సు పెంపుతోనే భవిష్యత్తు
## జిల్లా కలెక్టర్ నిశాంతి





**డుంబ్రిగుడ, మే 25 మనసులో మాట: -**

గిరిజన విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు పెంపొందిస్తే భవిష్యత్తులో ఎదగడానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ నిశాంతి అన్నారు. ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో సందర్శించిన సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజిన్సీ, అవగాహన, నైపూణ్య కల్పనపై తరగతులను ఆమె ప్రారంభించారు. సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల దూరదృష్టిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో మొదటిసారిగా ఈ పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోవు రోజుల్లో కృత్రిమ మేధస్సుతోనే ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు స్కిల్స్ను అభ్యసించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత చదువులతోపాటు ఇలాంటి తరగతులు ప్రత్యేకంగా అవసరమన్నారు. గిరిజన తల్లిదండ్రులు ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి తమ పిల్లలను పంపించి అవకాశాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి
## "జాయింట్ కలెక్టర్ సమీక్ష




**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 25:**

పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన గ్రామపంచాయతీల పరిపాలన, గ్రామాభివృద్ధి మరియు టవర్డ్స్ ప్రాస్పెరిటీ & వెల్ బీయింగ్ కార్యక్రమాల అమలుపై జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి డీపీఓ, పీడీ డీడబ్ల్యూఎంఏ మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించే కీలక వ్యవస్థలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో నిర్వహించాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన జాయింట్ కలెక్టర్, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, పచ్చదనం పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

గ్రామపంచాయతీల పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలు అందించడంతో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డీపీఓ, పీడీ డీడబ్ల్యూఎంఏ, సంబంధిత అధికారులు, పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయండి

## టీడీపీ యువనాయకులు కర్రి సాయికృష్ణ




**మునగపాక, మే 25, మనసులో మాట**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న టీడీపీ మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ యువనాయకులు కర్రి సాయికృష్ణ పిలుపునిచ్చారు. ఈ నెల 27, 28 తేదీలలో నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమం రద్దు అయిన నేపథ్యంలో, పార్టీ అధిష్ఠానం రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ విధానంలో ఆయా క్లస్టర్లలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో మునగపాక పరిధిలోని క్లస్టర్-6 మహానాడు కార్యక్రమాన్ని మునగపాకలో నిర్వహించనున్నట్లు క్లస్టర్-6 ఇన్‌చార్జి కంద్రేగుల శంకర్ తెలిపారు. అలాగే క్లస్టర్-7 మహానాడు కార్యక్రమాన్ని వెంకటాపురంలోని రిసార్ట్‌లో నిర్వహించనున్నట్లు క్లస్టర్-7 ఇన్‌చార్జి దొడ్డి రమేష్ వెల్లడించారు.

మహానాడు నిర్వహణకు సంబంధించి వేదిక, అలంకరణ, భోజన వసతి, ఇతర ఏర్పాట్లను సోమవారం ఉదయం టీడీపీ యువనాయకులు కర్రి సాయికృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరసెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అడారి మంజు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 27, 28 తేదీలలో జరగనున్న మహానాడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మునగపాక మండల పరిధిలో రెండు క్లస్టర్లలో మహానాడు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉల్లింగల గోవింద్, దొడ్డి బుజ్జి, కంద్రేగుల గణేష్, మల్ల నర్సింహారావు, దాడి శ్రీను, దాడి గంగాజీ, సూరిశెట్టి రాము, ఎదురి రాము తదితరులు పాల్గొన్నారు.

# గురువుకు శిష్యుల జరిపే ఘన సత్కారం

- **గురువును పల్లకిపై ఊరేగించే అరుదైన గౌరవం!**



**నెల్లిమర్ల, మే 25, మనసులో మాట న్యూస్;**

కలియుగంలో గురువు పై శిష్యులు చూపే అరుదైన వాత్సల్యం.విద్యాబోధనలో తనదైన ముద్ర వేస్తూ, వందలాది మంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు సింగపురపు రామకృష్ణ మాస్టారుకు ఆయన శిష్యులు అరుదైన గౌరవం అందించారు. నెల్లిమర్లలో ఆదివారం జరిగిన సత్కార కార్యక్రమంలో, తమ గురువు పట్ల ఉన్న భక్తిని చాటుకుంటూ శిష్యులు ఆయనను పూలపల్లకిలో ఊరేగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ... రామకృష్ణ మాస్టారు విద్యారంగానికి ఒక మణిపూస అని కొనియాడారు. భౌతిక, రసాయన శాస్త్రాల్లో ఆయన బోధనా పటిమ, నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణనిచ్చి దశాబ్ద కాలంలో సుమారు 150 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చేలా చేసిన ఆయన కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడిన శిష్యులందరూ కలిసి, తమ గురువు పట్ల కృతజ్ఞతగా ఆయనను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై ఉంచి నెల్లిమర్ల మెయిన్ రోడ్డులో ఘనంగా ఊరేగించారు. అనంతరం వేదికపై మాస్టారు దంపతులను బంగారు ఉంగరం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పోలుబోతు రామారావు, మాత చంద్రశేఖర్, చిప్పాడ రమేష్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద హనుమంతరావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, 200 మందికి పైగా ఉపాధ్యాయులు, శిష్యులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి


- **సిపిఐ వినూత్న నిరసన**

**నెల్లిమర్ల, మే 25, మనసులో మాట న్యూస్;**



పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని కొండగుంపాంలో సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇరాన్ అమెరికా యుద్ధాన్ని బూచిగా చూపించి ఇంధన ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ ఇంజిన్ సర్కారీ ఏలుబడి లోనే డీజిల్, పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి సూరి యడ్ల పైడినాయుడు, లెంక సత్యం, మీసాల సత్యం పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక



**మునగపాక, మే 25, మనసులో మాట**

. అనకాపల్లి జిల్లా,మునగపాక లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా 9 వ మహాసభలు జయప్రదం ముగిసాయి.

ఈ సందర్భంగా ఇరవై ఎనిమిది మంది తో నూతన జిల్లా కమిటీ, ఎనిమిది మంది తో నూతన ఆఫీసు బేరర్స్ ను , సంఘం జిల్లా అధ్యక్షులుగా కర్రి అప్పారావు ను, జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎం.అప్పలరాజు ను, కోశాధికారి గా గండి నాయన బాబు ను మహాసభలు ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ మహాసభలు లో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది వెంటనే జిల్లా లో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని, రైతుల వ్యవసాయ మోటార్లు కు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని, పోలవరం ఎడమ కాలువ, సుజల స్రవంతి ప్రోజెక్ట్ లు వెంటనే నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని తీర్మానాలు ద్వారా కోరారు. భవిష్యత్తులో జిల్లా లో రైతాంగం సమస్యలు పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన కమిటీ పని చేస్తుందని తెలిపారు.

## 79 వ వార్డు అగనంపూడి జీవీఎంసీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**గాజువాక (మనసులోమాట )మే 25**

79 వ వార్డు అగనంపూడి జాబిల్లి హిల్స్ ఫౌండేషన్ ఆఫ్ ఏ వన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జీవీఎంసీ నేతృత్వంలో సమ్మర్ క్యాంపును ఏ డీ సి చైర్మన్ బలి రెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా శరీర దృఢత్వం మానసిక ఉల్లాసం పెరుగుతాయని అన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో ఈ అకాడమిలో కిక్ బాక్సింగ్ పై శిక్షణ ఇస్తారని అన్నారు.

అకాడమీ కోచ్ కొమ్మోజి అశోక్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను 25 నుండి జూన్ 6 తారీకు వరకు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. శిక్షణకు వచ్చే విద్యార్థులకు ప్రతిరోజు గుడ్డు బిస్కెట్లు చెక్కి తో పాటు మంచినీరు అందజేస్తామని తెలిపారు ప్రతి ఒక్కరికి టీ షర్టు ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులకు ధ్రువ పత్రము ఇవ్వబడును అని అన్నారు కావున ఆసక్తి ఉన్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు.

జీవీఎంసీ సమ్మర్ క్యాంప్ 79 వ వార్డు ప్రశాంతినగర్ స్వర్ణ వార్డు అడ్మిన్ సెక్రెటరీ జి దిలీప్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 79 వ వార్డు టిడిపి అధ్యక్షులు కరణం జగదీష్ బిజెపి ఇన్చార్జ్ కోసూరి తాతారావు 79 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి విజయ్, 79 వ వార్డు తెలుగు మహిళా అధ్యక్షురాలు గల్లా హానిత స్వర్ణ వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ కే ఎన్ సుజాత, మాధవరావు, రమాదేవి, యోగ ఇన్స్ట్రక్టర్ అనుష్క,తేటకాలి మరియు శిక్షణ పొందు తున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

- **జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 25:**

పీజీఆర్ఎస్ అర్జీలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో ప్రజా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవిన్యూ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యుత్, తాగునీరు తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలను కేవలం సమస్యలను పరిష్కరించడమే ముఖ్యం కాదని, ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని, గడువు ముగియక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ అమలు పనితీరుని శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈఆఫీస్ తప్పనిసరిగా అమలు చేయాలని, సిబ్బంది అందరికి లాగిన్ ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాట్సాప్ గవర్నన్స్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఫిర్యాదులను తిరస్కరించాల్సి వస్తే, దానికి సరైన కారణాలను తెలియజేస్తూ ఫిర్యాదుదారునికి లిఖితపూర్వక సమాచారం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్ అర్జీలు అధికంగా ఉన్న శాఖల అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేస్తూ, సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



పీజీఆర్ఎస్ కు 78 వినతులు
రెవిన్యూ క్లినిక్ : 23 పిజిఆర్ఎస్ : 55

**దరఖాస్తు వివరాలు**

జియ్యమ్మవలస మండలం పిటి మండ గ్రామంలో 1వ, 2వ తరగతి విద్యార్థులు 35 మంది ఉన్నారని, వారికోసం జిపిఎస్ (టి డబ్ల్యు) స్కూల్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను నియమించాలని ఎ. చలపతిరావు, గ్రామస్తులు అర్జీ సమర్పించారు మక్కువ మండలం కాశీపట్నం గ్రామంలో పశు వైద్యశాలకు పశువైద్యుడిని నియమించాలని కాశీపట్నం గ్రామస్తులు, సిహెచ్. అప్పల అజయ్ కుమార్ దరఖాస్తు అందజేశారు కురుపాం మండలం ఆగంగూడా గ్రామానికి సి సి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ బి. సుక్కు, ఇతరులు వినతి పత్రం సమర్పించారు సీతంపేట మండల పరిధిలో మరమత్తులు గురైన బోర్లు (క్రాష్ ప్రోగ్రాం) బాగు చేయుటకు నియమించి కేర్తకర్స్ బత్యములు, వినియోగించిన వాహనం అద్దె ఇప్పించాలని కె. శంకర రావు కోరారు గుమ్మ లక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట గ్రామానికి చెందిన ఎం.ప్రసాద్ గృహ నిర్మాణం పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు జియ్యమ్మవలస మండలం పిటి మండ గ్రామానికి చెందిన ఎ.చలపతిరావు రెండు సంవత్సరాల క్రితం హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణం సంబంధించిన రూ.3 లక్షలు బిల్లును మంజూరు చేయవలసిందిగా కోరారు

**రెవెన్యూ దరఖాస్తు**

సీతానగరం మండలం అంటిపేట గ్రామానికి తనియారిగా 2025 నవంబరు 1వ తేదిన విధులకు హాజరయ్యాలని నేటి వరకు జీతం మంజూరు చేయలేదని జీతం ఇప్పించాలని కె. రమేష్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్ డి ఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కు 6 అర్జీలు నమోదు

- **యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**
- **జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**
- **ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 25:**



పార్వతీపురం నియోజకవర్గం, నర్సిపురం గ్రామంలో ఏర్పాటు కానున్న ఎం ఎస్ ఎం ఇ పార్కుకు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్థానిక శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర తో కలిసి సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న ఈ పార్క్‌లో పరిశ్రమలు స్థాపించబడనున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల పరిసర ప్రాంతాలలోని వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. చదువుకుని నిరుద్యోగిగా ఉన్న యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి, పరిశ్రమల స్థాపన వైపు కూడా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి ప్రభుత్వం తరపున అవసరమైన సబ్సిడీలు, రుణాలు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మన ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరుతూ, కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 35 ఎం ఎస్ ఎం ఇ పార్కులకు శంకుస్థాపనలు, 17 పార్కులకు ప్రారంభోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో నర్సిపురంలో కూడా ఈ పార్క్ ఏర్పాటవుతుండటం స్థానిక యువతకు ఎంతో ఉపయోగకరమన్నారు. దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడనున్న ఈ ఎం ఎస్ ఎం ఇ పార్క్ ద్వారా రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో చిన్న తరహా పరిశ్రమలు స్థాపించబడే అవకాశం ఉందన్నారు. దీనివల్ల మూడు వేలకుపైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. చదువుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సొంతంగా వ్యాపారాలు లేదా పరిశ్రమలు ప్రారంభించాలనుకునే వారికి ప్రభుత్వం తరపున సబ్సిడీలు, రుణాలు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విజయనగరంలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రతి ఒక్కరూ సందర్శించాలని సూచించారు. అక్కడ వ్యాపార రంగానికి సంబంధించిన పూర్తి అవగాహన, పరిశ్రమల స్థాపనకు అవసరమైన నైపుణ్యాలు ఉచితంగా నేర్పిస్తారని వివరించారు. "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో యువతకు ఏ టు జెడ్ మార్గదర్శకత్వం లభిస్తుందని, అక్కడి నుంచి కొత్త ఆలోచనలతో వచ్చి మన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి" అని అన్నారు. త్వరలోనే పార్క్ నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులకు స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. నర్సిపురం ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ

---

## గ్రామస్తులు శ్రమదానంతో రోడ్డు నిర్మాణం



- **రిగ్ బోరు తవ్వించేందుకు చమటోడ్చిన ఆదివాసి గిరిజనం**

**అనంతగిరి మే (మనసులో మాట):**

రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వాలు ముందుకు రాకపోవడంతో తమ గ్రామానికి తామే శ్రమదానం ద్వారా గిరిజనులు పనులు చేపట్టారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధి మరలోవ గ్రామం కొండదొర తెగకు చెందిన 12 కుటుంబలు ఆదివాసి గిరిజనులుంటున్నారు. మంచి నీరు కావాలంటే వీరంతా కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సిందే. తమ గ్రామానికి తాగు నీటి సౌకర్యం కల్పించాలంటూ పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయితే ఆ గ్రామానికి రిగ్ బోర్ తవ్వే వాహనం వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో ప్రభుత్వం తరపున పనులయ్యే పరిస్థితి కనిపించ లేదు. ఈ క్రమంలో గ్రామస్తులంతా సమావేశమై తమకు తామే శ్రమదానం ద్వారా రోడ్డు నిర్మించుకుందామంటూ తీర్మాన్నించు కొన్నారు అప్పుడే బోరు తీసేందుకు వాహనం వచ్చి మంచి నీరు అందుతుందని మాట్లాడుకున్నారు. దీంతో గ్రామ గిరిజనులంతా గుణపాలు పారా పట్టుకుని, ఆడుతుపాడుతు పని చేశారు. మెయిన్ రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లాలంటే కిలోమీటర్ మేర ఎత్తైన కొండ అడ్డం వస్తోంది. దీంతో అక్కడి బండరాళ్లు సైతం తొలగించాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ గ్రామానికి కనీసం ఉపాధి హామీ పథకం ద్వారా అయినా రోడ్డును నిర్మించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. తక్షణమే నిధులు మంజూరు చేయాలని, పాఠశాలకు తమ పిల్లలంతా గాదిలోవ గ్రామానికి తుప్పలు పొదల నడుమ నడుచుకుంటూ వెళ్తున్నారని గ్రామానికి చెందిన కంచూరి గంగులు, కంచూరి మహేష్, కంచూరి గంగమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు అడవి తల్లి' బాట పేరిట ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో భాగంగా పాడేరు ఐటీడీఏ పీవో రోడ్డు మంజూరీ కోసం తమ గ్రామాన్ని సందర్శించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు గలబర్తి ఎర్రయ్య తదితరులు సోమవారం డిమాండ్ చేశారు.

# రహదారి సమస్య పరిష్కారం



- **చొరవ చూపిన దౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు.**

**కొయ్యూరు మే 25 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ పరిధిలోని అంతర్గత రహదారి సమస్య ఎట్టకేలకు సుఖాంతమైంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో ముడిపడి ఉన్న ఈ రోడ్డు సమస్యపై దౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రోలుగుంట,దౌనూరు పరిధిలోని ఈ స్థానిక గ్రామ సమస్యను పరిష్కరించేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగారు.

**క్షేత్రస్థాయి పరిశీలన – అక్కడికక్కడే పరిష్కారం:**

సమస్య తీవ్రత దృష్ట్యా ఎంపీటీసీ బిడిజన అప్పారావు మూలపేట పంచాయతీ పరిధిలోని సదరు అంతర్గత రహదారిని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా రహదారి ఇబ్బందులపై స్థానిక గ్రామస్తులు, ఇరువైపులా ఉన్న రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి ఎదురవుతున్న అభ్యంతరాలను అందరితో చర్చించి, పరస్పర అంగీకారంతో అక్కడికక్కడే పరిష్కారం చేశారు. సమస్య సర్దుమణగడంతో అంతర్గత రహదారి పనులకు మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు, రైతులు సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు ఎంపీటీసీ బిడిజన అప్పారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్షేత్రస్థాయి పర్యటన, సమస్య పరిష్కార కార్యక్రమంలో మూలపేట వీఆర్పీ సింహాచలం, అప్పాజీ, నూకరాజు, శ్రీనివాసు, స్థానిక గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు



- **-హుకుంపేట సీఐ ఎస్. విజయకుమార్**
- **-శాంతి భద్రతలకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలి.**

**హుకుంపేట మే 25 మనసులో మాట:**

బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు హుకుంపేట సీఐ ఎస్. విజయకుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైకోర్టు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జంతు సంరక్షణ చట్టాలు, జంతువులపై క్రూరత్వం నివారణ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని చెప్పారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు మండలంలోని చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రవాణా సమయంలో వాహనదారులు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అక్రమ పశువుల రవాణా గమనించినట్లయితే వెంటనే హుకుంపేట సీఐ విజయకుమార్‌ను **9281442989** నంబర్‌లో సంప్రదించి సమాచారం అందించాలని కోరారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విశాఖలో గ్రేహౌండ్స్ దళాన్ని సందర్శించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత







- **– లెఫ్ట్ వింగ్ తీవ్రవాద వ్యతిరేక చర్యలు, శిక్షణా సదుపాయాలపై సమీక్ష**

**విశాఖ సిటీ..మే25( మనసులో మాట):**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం గ్రేహౌండ్స్ దళాన్ని సందర్శించి, ఆ సంస్థ యొక్క కార్యాచరణ సంసిద్ధతను, కొనసాగుతున్న వామపక్ష తీవ్రవాద వ్యతిరేక ప్రయత్నాలను సమీక్షించారు. మావోయిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా జాతీయ వ్యూహం మరియు సమన్వయ ప్రయత్నాలను సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ ఇటీవల వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలన్నింటితో సమావేశమైన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యత చేకూరింది.

**సమీక్షలో రాష్ట్ర హోం మంత్రి అనిత చేసిన ముఖ్య ప్రస్తావనలు**

ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు ఉన్నప్పటికీ, భద్రతా దళాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గరిష్ట కార్యాచరణ నిఘాను కొనసాగించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు గ్రూపులు ఆకస్మిక దాడులు చేయడంలో పేరుగాంచాయని పేర్కొంటూ, ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యానికి తావులేదని ఉద్ఘాటించారు. గ్రేహౌండ్స్ దళం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాల శిక్షణ, కార్యాచరణ సంసిద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాన్ని మంత్రి ప్రశంసించారు. కమాండోల కోసం ప్రపంచ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలను నిరంతరం అభివృద్ధి చేస్తున్నందుకు సంస్థను కొనియాడారు.

**కొత్తగా అభివృద్ధి చేసిన మౌలిక సదుపాయాలు**

హోం మంత్రి అనిత గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన కింది సౌకర్యాలను ప్రత్యేకంగా ప్రశంసించారు.కమాండోల పోరాట సామర్థ్యం, ఓర్పు పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఇండోర్ మరియు అవుట్‌డోర్ శక్తి, కండిషనింగ్ సౌకర్యాలు,సింథటిక్ అథ్లెటిక్ ఎండ్యూరెన్స్ ట్రాక్ ,ఆధునిక ఫైరింగ్ రేంజ్‌లు,ప్రత్యేకమైన మెరైన్ నిఘా,పోరాట శిక్షణా సౌకర్యాలు ఇతర అధునాతన కార్యాచరణ శిక్షణా మౌలిక సదుపాయాలు తెలుసుకున్నారు. మంత్రి అనిత గ్రేహౌండ్స్ అధికారులు, కమాండోలతో సంభాషించి, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అత్యంత కఠినమైన, సవాలుతో కూడిన పరిస్థితుల్లో వారు చూపిన ధైర్యం, అంకితభావం మరియు నిబద్ధతను ప్రశంసించారు. ఈ పర్యటన సందర్భంగా, తమ అద్భుతమైన ప్రదర్శన, ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యంతో ఆంధ్రప్రదేశ్‌కు కీర్తిని తెచ్చిన ఇటీవలి అఖిల భారత కమాండో పోటీల విజేతలను హోం మంత్రి అనిత ప్రత్యేకంగా కలిసి అభినందించారు. వారి అసాధారణ పోరాట నైపుణ్యాలు, ఓర్పు, శ్రేష్ఠత పట్ల నిబద్ధత జాతీయ స్థాయిలో గ్రేహౌండ్స్ దళం కీర్తిని మరింత పెంచాయని పేర్కొన్నారు. గ్రేహౌండ్స్ దళానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతు, అలాగే వారు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు గ్రేహౌండ్స్ అధికారులు మరియు కమాండోలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ శాఖ సిబ్బంది సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్ కితాబు

- **విద్యుత్పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన రణస్థలం విద్యుత్ శాఖ**

**ఎచ్చెర్ల మే 25, (మనసులో మాట):**



మొన్న శుక్రవారం రాత్రి సంభవించిన తీవ్ర గాలివాన, ఈదురు గాలుల బీభత్సం కారణంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో విద్యుత్ స్థంబాలు విరిగిపోవడం, విద్యుత్ లైన్లు తెగిపోవడం వల్ల గత రెండు రోజులుగా తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఈ పరిస్థితిని గమనించి, నా విన్నపాన్ని మన్నించి విద్యుత్ శాఖ అధికారులైన ఎస్ఈ. కృష్ణమూర్తి, ఈ ఈ యోగేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు మండలాల ఏ ఈ లు, లైన్‌మెన్లు మరియు వారి సిబ్బంది గత మూడు రోజులుగా పగలు-రాత్రి తేడా లేకుండా నిరంతరం శ్రమించి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించారన్నారు.వినియోగదారులందరికీ తిరిగి విద్యుత్ సరఫరా అందించేందుకు అంకితభావంతో పనిచేసిన ఏపీ ఈపీడీసీఎల్ బృంద సభ్యులందరికీ ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. మీ సేవాభావం, సమయస్ఫూర్తి, అంకిత నిబద్ధత నిజంగా అభినందనీయం. ఇలాంటి సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ విద్యుత్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "వికసిత భారత్ - 2047" సంకల్ప సాధనలోను, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "విజన్ - 2047" లక్ష్యాల సాధనలోను విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఎన్ఈఆర్ కోరారు..

# ఆత్మహత్యాయత్నం నుంచి ప్రేమికులను రక్షించిన శక్తి టీమ్ సిబ్బంది



- **శక్తి టీమ్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కే.వీ. మహేశ్వర రెడ్డి**

**పాలకొండ, మే25,మనసులో మాట:**

పాలకొండ మండలానికి చెందిన పి.లావణ్య, బి.గణేష్ గత నాలుగు నెలలుగా పరస్పరం ప్రేమించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు వారి వివాహానికి అంగీకరించకపోవడంతో ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయారు. అనంతరం వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో పాటు భవిష్యత్తుపై ఆందోళనకు గురై తీవ్ర మనస్తాపంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆమదాలవలస బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న రైల్వే పట్టాల వద్ద ఆత్మహత్యకు యత్నిస్తున్న సమయంలో విధుల్లో ఉన్న శక్తి టీమ్-2 ఇన్‌చార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ధనలక్ష్మి వారిని గమనించి వెంటనే అప్రమత్తమై రక్షించారు.వారిద్దరిని ప్రశ్నించి పూర్తి వివరాలు సేకరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం. ఆమదాలవలస పోలీసులకు, పాలకొండ ఎస్ఐకు సమాచారం అందించారు. అనంతరం యువజంటను పాలకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించిడం జరిగింది.

**జిల్లా ఎస్పీ అభినందన**

సమయస్ఫూర్తితో స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన శక్తి టీమ్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు. యువతకు నిత్య జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా క్షణకావేశంలో ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు.

# పారిశుద్ధ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమాన



**మల్కాపురం: మే :25 (మనసులో మాట):**

జీవీఎంసీ 58వ వార్డులో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి పారిశుద్ధ నిబంధనలు ఉల్లంఘించడంపై సంబంధిత అధికారులు అపరాధ రుసుం విధించారు. దీనికి సంబంధించిన వివరాలు వార్డు పరిధి ఉప్పరకాలనీలో ఆదివారం సాయంత్రం రజస్వల వేడుక జరిగింది. ఈ వేడుకలో మిగిలిన ఆహార పదార్థాలతో పాటు వ్యర్థాలను అధిక మొత్తంలో అదేరోజు రాత్రి గుట్టుచప్పుడు కాకుండా సమీపంలో గల డస్ట్ బిన్ వద్ద పడి వేసారు. సోమవారం విధి నిర్వహణలో భాగంగా వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ డి రవికుమార్ ఆ ప్రాంతంలో పర్యటించగా ఆ రహదారిపైన వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతుండడం గమనించారు. వెంటనే ఆ వ్యర్థాలు ఎవరు వేసారో సిబ్బందితో విచారణ జరిపి వ్యర్థాలు వేసిన వారిని గుర్తించి 2 వేల రూపాయిల అపరాద రుసుమును విధించారు. ఈ సందర్భంగా ఇనిస్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ శుభకార్యాలు నిర్వహిస్తున్న వారంతా వచ్చే వ్యర్థాలను తమ సొంత వాహనంలో నగరంలో గల డంపింగ్ యార్డుకు తరలించాలే తప్పా రహదారులపైన, గెడ్డల్లోనూ వేయరాదని అలా వేసిన యెడల భారీ అపరాద రుసుమును విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పారిశుద్య కార్యదర్శులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో అత్యవసర సంస్కరణలు చేపట్టాలి

- **విద్యా వ్యవస్థలో అత్యవసర సంస్కరణలు చేపట్టాలి**
- **-- సి.ఆర్.సి.జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే**

**విశాఖ సిటీ..మే 25(మనసులో మాట):**



విద్యా వ్యవస్థలో అత్యవసర సంస్కరణలు చేపట్టాలని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పై పెరుగుతున్న విద్యా ఒత్తిడి పై ఆందోళన వ్యక్తం చేశారు.విద్యా రంగంలో పెరుగుతున్న వ్యాపారీకరణ, చిన్నారులపై సమగ్ర కోచింగ్ విధానాల ద్వారా పెరుగుతున్న మానసిక ఒత్తిడిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది పిల్లలలో జ్ఞానం, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాల్సినదే కానీ, చిన్న వయసులోనే వారిని అనారోగ్యకరమైన పోటీ వ్యవస్థలోకి నెట్టకూడదని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ఆధారపడి ఉందని పేర్కొంటూ, విద్యా సంస్థల్లో బాలల రక్షణ, విద్యా చట్టాల అమలును ప్రభుత్వం కఠినంగా పర్యవేక్షించాలని కోరారు. కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు కోచింగ్, ఫలితాల ఆధారిత విద్య పేరిట తల్లిదండ్రులపై ఆర్థిక భారం, ఒత్తిడిని పెంచుతున్నాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం, విద్యా హక్కు చట్టం, జాతీయ విద్యా విధానం 2020 ఆత్మను పునరుద్ధరించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. విద్యా వ్యవస్థలో చట్టబద్ధమైన సంస్కరణలు చేపట్టాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సంబంధిత విద్యా అధికారులకు సమగ్ర నివేదికను ఇప్పటికే సమర్పించినట్లు తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఐఐటీ జెఇఇ,నీట్ సమగ్ర కోచింగ్ నిషేధించాలని, ఆర్.టి.ఇ.చట్టం, బాలల రక్షణ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని,అధిక విద్యా భారం, కోచింగ్ ఒత్తిడిని నియంత్రించాలని, బలవంతపు స్టడీ మెటీరియల్ కొనుగోలు, విద్యా వ్యాపారీకరణను నిషేధించాలని,ఉల్లంఘనలపై కఠిన పర్యవేక్షణ, అమలు వ్యవస్థ ఏర్పాటు చేయాలని వికాస్ పాండే డిమాండ్ చేశారు. సి.ఆర్.సి.జాతీయ ఉపాధ్యక్షులు పి.వి.జి.విశ్వనాధ్ మాట్లాడుతూ పిల్లలకు అనుకూలమైన, ఒత్తిడి లేని, చట్టబద్ధమైన విద్య అవసరమని, విద్య హక్కు చట్టం, జాతీయ విద్యా విధానం 2020,సి.బి.ఎస్.ఇ నిబంధనలు ,ఎన్. సి.పి.సి.ఆర్. మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు.సి.ఆర్.సి. విశాఖ జిల్లా అధ్యక్షులు ఏ. శరత్ చంద్ర మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు చేస్తున్న అధిక కోచింగ్ విధానాల వల్ల విద్యార్థులు తీవ్రమైన విద్యా, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న వయసులోనే పోటీ పరీక్షల ఒత్తిడిని పిల్లలపై మోపకూడదని, విద్యార్థుల హక్కులు, మానసిక ఆరోగ్యం, గౌరవాన్ని పరిరక్షించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో సి.ఆర్.సి.జాతీయ ప్రతినిధి అవినాష్ బెంజిమెన్,రాష్ట్ర కార్యదర్శి కె. సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజు జోషువ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం ధర్మకర్తల మండలి సభ్యునిగా దక్షిణామూర్తి

- **అనకాపల్లి బిజెపి శ్రేణుల హర్షం...**

**అనకాపల్లి రూరల్, మే 25 (మనసులో మాట):**



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వేదుల దక్షిణామూర్తి (బాబి) రాష్ట్రంలో పేరొందిన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి ధర్మకర్తల మండలికి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులు కావడంతో అనకాపల్లి బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. వేదుల దక్షిణామూర్తి సీనియర్ బిజెపి నాయకులు,వీరు బిజెపి పార్టీ యువజన విభాగమైన భారతీయ జనతా యువ మోర్చాలో ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అనేక బాధ్యతలలో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషిచేసారు. వీరి తండ్రి వేదుల సుబ్బారావు బిజెపి అగ్ర నేత పి వి చలపతిరావుతో కలసి పార్టీ అభివృద్ధికి కృషిచేసి, చలపతిరావు శిష్యుడిగా గుర్తింపు పొందారు. దక్షిణ మూర్తికి అనకాపల్లితో విడదీయరాని అనుబంధం ఉండడంతో అనకాపల్లి బిజెపి నాయకులు పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషం వ్యక్తం చేశారు. నియామకం పట్ల బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు స్పందిస్తూ ప్రత్యేక ఆహ్వానితిరిగా నియమించడం పట్ల అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మొదటి నుంచి భారతీయ జన సంఘం, ఆర్ఎస్ఎస్ లో వేదుల సుబ్బారావు,ఆ రోజుల్లో నా తండ్రి ద్వారపురెడ్డి నూకరాజు జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, పీవీ చలపతిరావుకు అనుచరులుగా ఉండే వారని ఆయన గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, బీజేపీ సీనియర్ నాయకులు కొణతాల రాజాబాబు,పొలమరశెట్టి నాగేశ్వరరావు, వుడా రమేశ్, ఓరుగంటి నాగమణి, గొంతిన సాయిరాం, కొణతాల అప్పలరాజు, గంగుపాం నాగేశ్వరరావు, కర్రి రామకృష్ణ, వి.నర్సింగ్ యాదవ్, మారిశెట్టి భాస్కరరావు, చదరం రామరాజు,వి సంతోష్, జి.శేషు, ఉప్పల విశ్వనాథం, గైపూరి రాజు, సత్తి మణికంఠ తదితరులు హర్షం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.

# మహానాడును విజయవంతం చేయాలి



- **20 వార్డుల టీడీపీ కార్యకర్తలతో సమావేశం ఇన్‌ఛార్జి భూదేవి**

**పాలకొండ,మే 25,మనసులోమాట :**

పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డుల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం పల్లా కొండబాబు కళ్యాణ మండపంలో జరిగింది. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు గుమ్మడి సింహాద్రి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి పడాల భూదేవి మాట్లాడుతూ..

ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మినీ మహానాడు కు 20 వార్డుల పరిధిలోని టీడీపీ నాయకులు, అన్ని విభాగాల కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని. మహానాడు ఏర్పాట్లపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని ఇన్‌ఛార్జి భూదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కోట దుర్గ అమ్మవారు చైర్మన్ శాసపు సర్వారావు, మాజీ నగర పంచాయతీ చైర్మన్ ప్రతినిధి ఆకుల కుమార్, టిడిపి కార్యకర్తలు గుమ్మడి ఉమామహేశ్వరరావు, దుమ్ముదు దుర్గారావు, దుప్పాడ నారాయణరావు, గుమ్మడి శంకర్రావు, గుమ్మడి కృష్ణ, పొన్నాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..

# వన్ స్టాప్ సెంటర్ సేవలను మహిళలు వినియోగించుకోవాలి




- **జిల్లా కలెక్టర్ డా. ఎన్ . ప్రభాకర్ రెడ్డి**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 25:**

మహిళల రక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ సేవలను బాధిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా ఎన్ . ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కనక దుర్గలతో కలిసి వన్ స్టాప్ సెంటర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గృహ హింస, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, మానసిక, శారీరక వేధింపులకు గురైన మహిళలకు ఒకే చోట అన్ని రకాల సహాయ సేవలు అందించేందుకు ప్రభుత్వం వన్ స్టాప్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. బాధిత మహిళలకు వైద్య సేవలు, పోలీసు సహాయం, న్యాయ సలహాలు, కౌన్సెలింగ్, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను ధైర్యంగా వెల్లడించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు హెల్ప్‌లైన్ నంబర్లు 181, చిన్నారుల కోసం 1098 కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. మహిళల భద్రత, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మోడీ పిలుపు: పొదుపు, బాధ్యత జీవనంపై అవగాహన పెంచాలి

- **ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో బిజెపి నాయకులు వినతి ....**
- **అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు పరమేశ్వరరావు...**

**అనకాపల్లి రూరల్, మే 25 (మనసులో మాట):**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ పిలుపునిచ్చిన పొదుపుజాగ్రత్తలుబాధ్యతాయుత జీవన విధానంపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తీసుకురావాలని బిజెపి నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ చేపట్టిన జనతా వారధి కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు బొడ్డేడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన అస్థిర పరిస్థితులు, యుద్ధ భయాలు, ఆర్థిక మాంద్యం కారణంగా చమురు, కరెంటు, నీరు వంటి వనరుల వాటిపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. మోడీజీ సూచించిన సూచనలు కుటుంబ భద్రత, దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, ప్రకృతి వనరులు సంరక్షణ, భావితరాలు కోసం పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు సచివాలయాల ద్వారా చేపట్టాలని, మహిళా సంఘాలు స్వయం సహాయక బృందాలతో సమావేశాలు, అధికారులు ఉద్యోగులతో సమీక్ష సమావేశాలు, విద్య సంస్థలలో కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చైతన్య, వ్యాపార వర్గాలలో సమావేశ నిర్వహించి ఇంధనం పొదుపు, వినియోగం పై ఎలా వ్యవహరించాలో విశదీకరించడం వంటి చర్యలుకు ప్రణాళికలు, మార్గ నిర్దేశకాలు తక్షణమే రూపొందించాలని ఆ వినతిలో కోరారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రచార బోర్డులు, బ్యానర్లు, గోడ పత్రికలు, మైకు, డిజిటల్ మీడియా ద్వారా నిరంతర ప్రచారం. అలాగే టెలివిజన్, రేడియో, సోషల్ మీడియా వేదిక ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజలను పూర్తి అవగాహన, చైతన్యం తీసుకురావాలని, మోడీజీ పిలుపును విజయవంతం చేసి దేశాభివృద్ధికి కృషి చేయాలని పరమేశ్వరరావు, నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి కోకన్వీనర్ షేక్ బాబాజీ, ఇక్క అచ్చన్నాయుడు,గుండా అయ్యప్పశెట్టి, జి శేషు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటికో పారిశ్రామికవేత్త రావాలి : కలెక్టర్






మొదటి పేజీ తరువాయి)

నెల్లిమర్లలో ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణాన్ని ఇప్పటికే ప్రారంభించామని చెప్పారు. తాజాగా ఈ రోజు విజయనగరం, రాజాం నియోజకవర్గాల్లో శంకుస్థాపన చేస్తున్నామని, త్వరలో చీపురుపల్లి నియోజకవర్గంలో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పార్కులవల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించడంతో పాటు, ఆయా ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్న సిఎం ఆశయాల సాధనకు ఎంఎస్ఎంఈ పార్కులు కూడా ఒక మార్గమని పేర్కొన్నారు. లక్షలాదిమందికి ఉపాధి కల్పనతోపాటుగా, సంపద సృష్టికి కూడా ఇవి దోహదం చేస్తాయన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కూడా ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలన్న గొప్ప ఆలోచనతో, రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు ద్వారా ప్రతీ ఇంటినుంచి ఒక పారిశ్రామిక వేత్తను రూపొందించడంతోపాటు, ప్రతీ ఇంటికీ ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నిర్ణయం గొప్ప ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తుందన్నారు. త్వరలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభం కానుందని, దాని అనుబంధ పరిశ్రమలు, ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ఈ ఎంఎస్ఎంఈ పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ పార్కుల్లో విద్యుత్, నీరు తదితర అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్ కరుణాకర్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ కృష్ణప్రసాద్, డిజెడ్ఎం జయచంద్ర, ఆర్‌డిఓ సుధాసాగర్, ఎంపిడిఓ గంటా వెంకటరావు, తాహసీల్దార్ కూర్మనాధరావు, జిల్లా బిజెపి అధ్యక్షులు రాజేష్‌వర్మ తదితర కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అనకాపల్లి షావుకారు అకాల మృతి

**ఎలమంచిలి టౌన్, మే25, మనసులో మాట:**



ప్రముఖ వ్యాపారవేత్త తీగల సూర్య నారాయణ మూర్తి (సూరి పండు) క అనకాపల్లి సావకారు ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సూర్యనారాయణమూర్తి మొదటినుంచి హార్డ్వేర్ ఎలక్ట్రికల్ కాపు నిర్వహణ చేసి అందరూ అందుబాటు ధరలతో వ్యాపారం చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. చేసిన వ్యాపారంలో వచ్చిన లాభాలను చాలావరకు దేవాలయాలకు, దానధర్మాలకు అందజేసేవారు. ఎవరు ఎన్ని అడిగినా లేదు అనకుండా ఎంతో కొంత అప్ప చెప్పేవారు. గొల్ల కొండ మీద ఉన్న శ్రీ సూర్యనారాయణ మూర్తి దేవాలయం నిర్మాణానికి తానే ముందుండి కమిటీ వేసి దేవాలయం పూర్తి చేసేవరకు శ్రమించారు. ఆర్యవైశ్య సంఘం నిర్వహించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. అటువంటి వ్యక్తి అకాల మృ విషయం విని అందరూ విచారం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం అంతిమక్రియలకు కుమారులు బంధువులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**ఎలమంచిలి టౌన్, మే25,మనసులో మాట:**

27 28న జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల శివన్నారాయణ (నానాజీ )కోరారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు పూర్వ తయారీ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నానాజీ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమాన్ని రెండు క్లస్టర్ విభజించడం జరిగింది, బస్సుల్లో తరలించేందుకు క్లస్టర్2 యలమంచిలి గుర్రప్ప కళ్యాణ్ మండపం లో బొద్దపు శ్రీనివాసరావు, కో కస్టర్ కరణం రవికుమార్, పర్యవేక్షణలో జరుగును. క్లస్టర్3 ఆడారి వెంకట సన్యాసినాయుడు, కో కస్టర్ మల్ల రామకృష్ణ పర్యవేక్షణలో జరుగును, మహానాడు కార్యక్రమానికి ప్రతి వార్డు నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ పసుపు పండుగను విజయవంతం చేయాలని కార్యకర్తలును నాయకులు కోరారు.27, 28 తేదీల్లో జరిగే మహానాడుకి మనకి ఎన్ని పనులు ఉన్నా మానుకొని నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రజలు దృష్టికి తీసుకువెళ్లి ప్రజలు తరలించవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు సెక్రటరీ ఆడారి ఆదిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కొటారి సాంబశివరావు, జిల్లా అధికారి ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, కో క్లస్టర్ కరణం రవికుమార్, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ,టౌన్ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు, మాజీ కౌన్సిలర్స్ మజ్జి రామకృష్ణ, పందూరి శ్రీనివాసరావు, బోద్ధపు నాగేశ్వరరావు, ఆడారి రమణ బాబు, చౌట్రీ చైర్మన్ బిశెట్టి చిన్నారావు, పిల్ల ఆది బాబు, కరెడ్ల మల్లికార్జున, సురకాసులు రమణబాబు, ఎల్లపు శ్రీను, ముమ్మిడి శ్రీను, సేనాపతి తులసీరామ్, ఎల్లపు గోపి, శ్రీమంతుల శ్రీను, సాగర్ హుస్సేన్, షేక్ కాశీం,ఎద్దు శివ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోలుగుంట జడ్పీ హైస్కూల్ అడ్మిషన్లకై టీచర్ల డోర్ టు డోర్ ప్రచారం



**రోలుగుంట, మే 25, ( మనసులో మాట):**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల పెంపు లక్ష్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.వి. శేషగిరిరావు, ఆంగ్ల ఉపాధ్యాయిని పి.వి.ఎం. నాగజ్యోతి గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, ఉచిత పథకాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అలాగే హైస్కూల్ లో అందుబాటులో ఉన్న డిజిటల్ తరగతి గదులు, ఐఎఫ్పీ ప్యానెల్స్, ల్యాబ్ సౌకర్యాలు, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలు మరియు విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ఫలితాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాంలు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ట్యాబ్స్ తదితర పథకాల వివరాలను కూడా తల్లిదండ్రులకు వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

# యలమంచిలిలో వైఎస్సార్సీపీ బూత్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం ఘనం

**అచ్చుతాపురం మే 25 మనసులో మాట:**




అచ్చుతాపురం మండలం ఎస్కేఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధరశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ఇన్‌ఛార్జ్‌లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాబోయే ఎస్ఐఆర్ (Special Intensive Revision) ప్రక్రియపై అవగాహన కల్పించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో తప్పుల సవరణ, మారిన వివరాల అప్‌డేట్ వంటి అంశాలపై నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. “ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు... ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి” అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి సమిష్టిగా పనిచేస్తే పార్టీ విజయానికి బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర వివరణ ఇచ్చి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ హాజరై పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నాయకుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి మాట్లాడుతూ మహిళలు కూడా ఓటరు నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు కోలా గురువులు తదితరులు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ శక్తిని గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయాలనే సంకల్పంతో సమావేశం విజయవంతంగా ముగిసింది.